# తండాలను పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**



బతుకమ్మలతో ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇనుగుర్తి, నవంబర్15: సీఎం కేసీఆర్ హయాంలో గిరిజన గ్రామాలు, తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చి అన్ని విధాలా అభివృద్ధి చేశామని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కోమటిపల్లి, తార్‌సింగ్‌తండా, పాత తండా గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలను గుర్తించి సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలు చేశారన్నారు. నేడు ప్రతి తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ప్రజలు అభివృద్ధి చేసింది ఎవరో అలోచించి కారుగుర్తుకు ఓటు వేసి ముచ్చటగా ముడో సారి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, సర్పంచ్‌లు సపావట్ శంకర్ నాయక్, యాకయ్య, పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ శ్రీధర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ యాకమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఏఈ కుటుంబానికి మంత్రి సత్యవతిరాథోడ్ పరామర్శ



నివాళులర్పిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్

కురవి(సీరోలు), నవంబర్ 15 : సీరోలు మండలం కాం పల్లి గ్రామానికి చెందిన ఐటీడీఏ ఏఈ వడ్డేపల్లి పుల్లయ్య కుమార్తె ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. కాగా, విష యం తెలుసుకున్న మంత్రి సత్యవతిరాథోడ్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలు నీరజ చిత్రపటానికి పూల వేసి కంటతడిపెట్టుకుని నివాళులర్పించారు. అనంతరం పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిన్నవయస్సులోనే ఉన్నత చదువుల కోసం వెల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీరని శోకమన్నారు. అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ నెహ్రూ, ఐలీ నరహరి, పెద్ది వెంకన్న, అనిల్, చంద్రయ్య, బత్తిని వెంకన్న, శ్రీను, జగదీశ్, దేవేందర్ పాల్గొన్నారు.

## దళిత గిరిజన పారిశ్రామిక వేత్తల సదస్సులో శ్రీరామగిరి వాసి ..

నెల్లికుదురు, నవంబర్ 15 : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మారుమూల గ్రామం శ్రీరామగిరి వాస్తవ్యులు గాజుల ప్రభాకర్ బుధవారం డిక్కి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నిర్వహించిన దళిత గిరిజన పారిశ్రామిక వేత్తలు సదస్సులో పాల్గొని ఐటీ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్‌తో ప్రశంసలు పొందారు. శ్రీరామగిరి గ్రామానికి చెందిన డాక్టర్ గాజుల ప్రభాకర్ స్వగ్రామంలో ప్రాథమిక విద్యనభ్యసించి హైదరాబాద్‌లోని ఉస్మానియ విశ్వ విద్యాలయంలో వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరెట్ పొందారు. రైతుబిడ్డగా వివిధ పంటలకు సోకే తెగుళ్లపై పరిశోధనలు చేసి వాటి నివారణ కోసం కృషి చేసినందుకు కేంద్ర ప్రభుత్వం అందించే గ్రాట్స్(బీఐఆర్ఏసీ ద్వారా రూ. 50 లక్షలు, ఐఎఫ్‌సీఐ ద్వారా రూ. 30 లక్షల) అవార్డును అందుకున్నారు. డిక్కి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత, గిరిజన పారిశ్రామిక వెత్తల సదస్సులో పాల్గొని మిర్చి పంటకు సోకిన నల్ల తామర తెగులు నివారణకు తన సంస్థ ద్వారా చేసిన కృషిని వివరించారు. డాక్టర్ గాజుల ప్రభాకర్ కృషిని అదే సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. దళిత, గిరిజన పారిశ్రామిక వెత్తల సదస్సులో పాల్గొని కేటీఆర్‌చే ప్రశంసలు పొందిన ప్రభాకర్‌ను గ్రామస్తులు అభినందించారు.



మంత్రి కేటీఆర్‌తో ప్రశంసలు పొందుతున ప్రభాకర్

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత**

డోర్నకల్, నవంబర్ 15: సీఎం కేసీఆర్ తొమిదిన్నరేండ్ల పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత తెలిపారు. బుధవారం మండలంలోని తెల్లబండతండా, వెన్నారం, రాజు తండా, అమ్మపాలెం గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ఇంటింటికీ తిరిగి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గిరిజన తండాలను సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలు చేసినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసినట్లు వివరించారు. తెల్లబండ తండా గ్రామ పంచాయతీ అయిన తర్వాత రూ. 4 కోట్లతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు జరిగినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. ఒంటరి మహిళలకు పింఛన్ కేసీఆర్ ఇచ్చిండని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్లు రూ. 5016 , మహిళలకు వంట గ్యాస్ సిలిండరు రూ. 400 ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. గడప గడపకూ వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం తెల్లబండ తండాలో మాజీ ఎంపీటీసీ కోనిశా నాయక్‌ను, అమ్మపాలెంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట రామ నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు సీతయ్య, గంజి నర్సయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ, జడ్పీటీసీ పొడిశెట్టి కమలరామనాథం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షం రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న, సర్పంచ్‌లు సర్పంచ్ శ్రీను, రాంబాయి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ కవిత

# ప్రత్యేక వసతులు కల్పించాలి : కలెక్టర్

మహబూబాబాద్, నవంబర్ 15 : మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో ఐదు మోడల్, ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కేశశాంక తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో కల్పించే వసతుల కల్పనపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మిషన్ భగీరథ రన్నింగ్ నీరు ఉండి తీరాలని ఆదేశించారు. ఈజీఎస్ కింద మరుగుదొడ్లు, 'మన ఊరు–మన బడి' ద్వారా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, గ్రామ పంచాయతీల నిధులతో ర్యాంప్స్, లైట్లు, త్రీ ప్లగ్ పిన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి 28వ తేదీ లోగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బీఎల్‌వోలతో పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లాలోని 101 డోర్నకల్, 102 మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. సెక్టోరల్ అధికారి ఆధ్వర్యం లో ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోల ద్వారా ప్రతి ఒక్క ఓటరుకు ఓటింగ్ స్లిప్పులు చేరేలా చర్యలు తీసుకోవాలని వివరించారు.

**ఓటరు సమాచార స్లిప్పు గుర్తింపు కార్డు కాదు..**

మహబూబాబాద్: ఓటరు సమాచార స్లిప్పు గుర్తింపు కార్డు కాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్ తెలిపారు. బుధవారం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ముద్రించిన కరపత్రాలను, ఓటరు సమాచార స్లిప్పు పంపిణీపై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ శశాంక, జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పులను ఈ నెల 16 నుంచి 23వ తేదీ వరకు పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 22, 23 తేదీ ల్లో పోలింగ్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గం వారికి డిగ్రీ కళాశాలలో, డోర్నకల్ నియోజకవర్గం వారికి మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, ఎన్నికల సెక్షన్ తహసీల్దార్ పవన్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, కాంగ్రెస్ నుంచి నీరుటి సురేశ్, బీజేపీ నుంచి ఆకుల శ్రీనివాస్, పల్లె సందీప్, టీడీపీ నుంచి రామారావు, బీఎస్పీ నుం చి ఉపేందర్, సీపీఐ నుంచి పెరుగు కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక



మాట్లాడుతున్న డీఎస్ రవిచంద్ర

## సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం

- **అభివృద్ధికి అండగా నిలుద్దాం.. రెడ్యాను గెలిపిద్దాం**
- **జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర**

మరిపెడ, నవంబర్ 15 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు రవిచంద్రను కలిశారు. ఈ సందర్భంగా వారికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నెలకొన్న దుర్భర దుస్థితి స్వరాష్ట్ర సాధన అనంతరం తెలంగాణలో జరిగిన ప్రగతిని ప్రతి ఒక్కరూ పరిశీలన చేయాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్‌కు ఓ టేసి గెలిపించుకోవాల్సినవసరం యువతపై ఉందన్నా రు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు తారు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత రెడ్యాకే దక్కుతుందన్నారు.

# మైనార్టీల సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

**రాష్ట్ర సమాచార కమిషనర్ మహ్మద్ అమీర్**

మరిపెడ, నవంబర్ 15 : రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ సంక్షేమం సీఎం కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర సమాచార కమిషనర్ మహ్మద్ అమీర్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, ముస్లిం మైనార్టీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లకాలంలో 900 కోట్లు మాత్రమే ముస్లిం మైనార్టీ సంక్షేమానికి నాటి పాలకులు ఖర్చు చేశారన్నారు. స్వరాష్ట్ర సాధన అనంతరం తొమ్మిదేళ్లకాలంలో సీఎం కేసీఆర్ రూ.12 వేల కోట్లను ముస్లిం మైనార్టీ సంక్షేమానికి కేటాయించారన్నారు. షాదీ ముభాకర్ ద్వారా రూ.లక్ష, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటుతో పాటు ఇమాం, మౌజన్లకు గౌరవవేతనం అందజేస్తూ అదుకుంటున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న కేసీఆర్ ముస్లింల అత్మబంధువుగా సుస్థిరమైన స్థానం సాధించుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో మతసామరస్యత వెల్లివిరుస్తుందన్నారు. మతోన్మాదాలకు తావులేకుండా శాంతియుతమైన వాతావారణం తీసుకురాగలిగారని పేర్కొన్నారు. విదేశీ విద్య చదువుకుంటున్న 3300 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.20లక్షల చొప్పున ఓవర్సీస్ పథకం ద్వారా ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. డిసెంబర్ 3 తర్వాత వందకుపైగా సీట్లు సాధించి, సీఎం కేసీఆర్ మూడోమారు సీఎం కానున్నారన్నారు. సుదీర్ఘరాజకీయ చరిత్ర కలిగిన బీజేపీ, కాంగ్రెస్ పాలకులు చేయలేని ప్రగతిని సీఎం కేసీఆర్ రాష్ట్రం సాధించిన అనతికాలంలో చేసి, చూపించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి మోడల్‌గా నిలిపినట్లు పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేసే బీ ఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం ప్ర తి ముస్లిం సోదరుడు సైనికుడై పని చేయాలన్నారు. రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హబీబుద్దీన్, సీరాజుద్దీన్, హుస్సేన్, యాకూబ్, బాషీత్‌ఖాన్, సయ్యాద్ అఫ్రోజ్, రహీం, జహంగీర్, సత్తార్, జబ్బర్, జానీ, హవేజ్, జానీమియా, వాజిద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార కమిషనర్

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి తాళ్లూరి విజయ, భర్త: లక్ష్మీనారాయణ, నివాసం: గ్రామము: కురవి, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 10273/2023, తేది: 11-08-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ పంచాయితీ పరిధిలోని ఇంటి నెం. 1-23/5/E (Part), విస్తీర్ణము: 105.94 చ.గ.లు, సమము: 88.57 చ.మీ.లు, దానికి హద్దులు: తూర్పు: బాలగాని వెంకన్న గారి గృహము, పడమర: తాళ్లూరి సంతోష్ (పార్ట్) జి.పి. ఇంటి నెం. 1-23/5/E, ఉత్తరం: గ్రామ పంచాయితీ రోడ్డు, దక్షిణం: గ్రామ పంచాయితీ డ్రైనేజి.

తేది: 16-11-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.